క్లుప్తంగా

తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు



ఆత్మకూర్: పట్టణంలో బీసీకాలనీలో తాగునీటి ఎద్దడి నెలకొనడంతో మాజీవార్డు సభ్యుడు శ్రీనివాసులు రూ.45 వేలు వెచ్చించి పైప్‌లైన్‌ను శుక్రవారం ఏర్పాటు చేయించారు. తాగునీటి సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు సహాయం చేయడంతో ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

అమరచింత ఎస్‌ఐగా స్వాతి



అమరచింత: మండల నూతన ఎస్‌ఐగా ఎం. స్వాతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఎస్‌ఐ స్వాతి మర్యాద పూర్వకంగా ఎస్పీ రావుల గిరిధర్‌ను కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ మేరకు ఎస్పీ మాట్లాడుతూ.. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా శాంతి భద్రత ల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూ చించారు. జోగులాంబ గద్వాల పోలీసు కార్యాలయంలో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తూ అమరచింత ఎస్‌ఐగా బదిలీపై వచ్చారు.

ఎమ్మెస్పీ కోసం నిరంతర ఉద్యమం



అమరచింత: రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నాటకం ఆడుతున్నాయని అఖిల భారత ఐద్వా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సీహెచ్.రాంచందర్ అన్నారు. మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో శుక్రవారం జరిగిన ఏఐయూకేఎస్ జిల్లా ప్రథమ మహాసభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. రైతంగం బాధలు పోవాలంటే దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు చేయాలన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు రాజన్న, టీయూసీఐ జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడారు.

నూతన కార్యవర్గం ఎన్నిక


ఏఐయుకెఎస్ జిల్లా నూతన కార్యవర్గం శుక్రవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కే.రాజన్న, ఉపాధ్యక్షుడిగా ఆంజనేయులు, వాసారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వెంకటయ్య, సహాయ కార్యదర్శులుగా మహేంద్రచారి, ఆశన్న, కోశాధికారిగా టి.భీమన్న, కమిటీ సభ్యులుగా మనివర్ధన్, రంగారెడ్డి, బాలస్వామి, బలరాం, రాంపురం వెంకటయ్య, అశోక్, శ్రీనివాస్‌తో పాటు 17 మందితో కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

బస్టాండ్‌లో కాంగ్రెస్ నాయకుడి హఠాన్మరణం



గోపాల్‌పేట: బస్టాండ్ అనారోగ్యంతో కాంగ్రెస్ నాయకుడి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. కుటుంబసభ్యుల వివరాల ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షుడు మంగదొడ్డి నాగేశ్(50) శుక్రవారం ఉదయం ఆయన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నాడు. అనంతరం ఫంక్షన్ వెళ్లేందుకు తన కుమారుడితో పాటు కలిసి బస్టాండ్‌కు వచ్చాడు. అకస్మాత్తుగా బీపీ డౌన్ కావడంతో అనారోగ్యానికి గురయ్యాడు. వెంటనే అతడిని వనపర్తి జిల్లాఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం నాగేశ్ కష్ట పడి పనిచేశాడని, కొన్ని నెలల క్రితం తలకు గాయం కావడంతో ఆస్పత్రికి రూ.10లక్షల వరకు ఖర్చయ్యాయన్నారు. అప్పుల బాధతోనే మృతి చెందిఉండొచ్చని కాలనీ వాసులు తెలిపారు.

మహిళ అదృశ్యం..



కొత్తకోట రూరల్: ఓ మహిళ అదృశ్యమైనట్టు కొత్తకోట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్‌ఐ ఆనంద్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని అప్పరాల గ్రామానికి చెందిన ఈడిమాకు రాముడుకు ఆత్మకూర్ మండలం తిపుడంపల్లి గ్రామానికి చెందిన స్వప్నతో 20 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య భర్తలు కూలీపనులు చేస్తుండేవారు. ఇటీవల ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. ఈ క్రమంలో ఈనెల 13న భార్య, భర్తలు గొడవ పడ్డారు. 14న ఉదయం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా స్వప్న వెళ్లిపోయింది. గ్రామంలో, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ భర్త ఈడిమాకు రాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు.

ఘనంగా జెండా పండుగ

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా కేంద్రంలో స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కళాశాలల్లో ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. విభిన్న నృత్యాలు అదరహో అనిపించాయి. డీసీసీ కార్యాలయంలో రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో, బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ రెపరెపలాడించారు.

■ కొత్తకోట మండలంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జెండావిష్కరించారు. పెద్దమందడి మండలంలో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

■ పాన్‌గల్ మండలంలో స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి.

■ చిన్నంబావి మండలంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు.

■ వీపనగండ్లలో స్వాతంత్య్ర దినోత్సవ నిర్వహించారు. పాఠశాలలో జెండాలను ఎగురవేశారు.

■ గోపాల్‌పేట మండలంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో నిర్వహించారు. విద్యార్థుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



జిల్లా కేంద్రంలో ర్యాలీ చేస్తున్న బీజేపీ నాయకులు

■ ఆత్మకూర్ మండలంలో స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాను ఎగువేశారు.

■ మదనాపురం మండలంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

■ అమరచింత మండలంలో స్వాతంత్య్ర దినోత్సవం జాతీయ పతాకం రెపరెపలాడింది. పట్టణానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిదులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

■ ఖిల్లాఘనపురం మండలంలో స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేసి సంబరాలు చేసుకున్నారు.



జిల్లా కేంద్రం స్కాలర్స్ కళాశాలలో నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు



పెద్దమందడి అమదబాకుల మోడల్‌స్కూల్‌లో..



అమరచింత మున్సిపల్ కార్యాలయంలో..



చిట్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ నాయకుల వేషాధరణతో చిన్నారులు



వనపర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



పెబ్బేరు పీహెచ్‌సీలో..



కొత్తకోట తహసీల్దార్ కార్యాయంలో..



శ్రీ రంగాపురం తహసీల్దార్ కార్యలాయంలో..



కొత్తకోట పీఏసీఎస్ కార్యాలయంలో..



ఆత్మకూర్‌లోని కోర్టువద్ద పతాకాన్ని ఎగురవేస్తున్న న్యాయమూర్తి శిరీషా



ఆత్మకూర్‌లో తహసీల్దార్ కార్యాలయంలో..



రేమద్దులలో విద్యార్థినుల నృత్యాలు



గోపాల్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో..



ఖిల్లాఘనపురం తహసీల్దార్ కార్యాలయంలో..



మదనాపురం మండలం దుప్పల్లిలో వేషాధారణలో విద్యార్థులు



ఖిల్లాఘనపురం సరస్వతి శిశుమందిర్‌లో



పాన్‌గల్ తహసీల్దార్ కార్యాలయంలో..



పాన్‌గల్‌లో స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో విద్యార్థులు



ఆత్మకూర్‌లోని మార్కెట్ యార్డులో..

పీఏసీఎస్ పదవీకాలాన్ని పొడిగించడంపై హర్షం



పాన్‌గల్ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



కొత్తకోటలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కొత్తకోట రూరల్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పదవీకాలాన్ని ప్రభుత్వం మరో ఆరునెలలు పొడిగించడంతో సింగిల్ విండో చైర్మన్‌లు, డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్‌లో డీసీసీబీ డైరెక్టర్, అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి డైరెక్టర్లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, డైరెక్టర్లు జేసీబీ భాస్కర్, నాగరాజు, రాజు, నర్సింహులు, రాంలాల్‌నాయక్, బాలకృష్ణారెడ్డి, మురళి, సువర్తమ్మ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

పాన్‌గల్: ప్రాథమిక సహకార సంఘాల పదవీ కాలం ఆరునెలలు పొడిగించడాన్ని హర్షిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల, ఎంపీ చిత్రపటాలకు శుక్రవారం మండల కేంద్రంలోని సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్‌సాగర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కుర్వ బాలయ్య, విండో డైరెక్టర్లు, సీఈఓ భాస్కర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

చిన్నంబావి: మండలంలోని పెద్దమారు గ్రామానికి చెందిన జగ్గారి శ్రీధర్‌రెడ్డి బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు పదవి ఇచ్చిన కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లేని సుధాకర్‌రావుకు, జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రావుకు, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, స్థానిక ఎన్నికలకు కార్యకర్తలను సమాయత్తం చేసి వారి గెలుపు కోసం పనిచేస్తామన్నారు.

రోడ్డుకు మరమ్మతులు



పాన్‌గల్: కురిసిన భారీ వర్షాలకు మండలంలోని రేమద్దుల గ్రామ శివారులో నల్లచెరువుకుంట సమీపంలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేస్తుండడంతో తాత్కాలికంగా వేసిన రోడ్డు కోతకు గురై రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో శుక్రవారం తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి పైపులు ఏర్పాటు చేసి రాకపోకలు సాగించేలా మరమ్మతులు చేయించారు. దీంతో వాహనాలు సాఫీగా వెళ్లేలా మరమ్మతులు చేసిన ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

కుంట ఆనకట్టను కూల్చేశారు..



వృథాగా పారుతున్న నీరు

అమరచింత: చెరువులు, కుంటలు నీటితో నిండుకుని ఉంటేనే భూగర్భజలాలు సమృద్ధిగా ఉంటాయని, పంటలు పండుతాయని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న కొందరు మాత్రం కుంటల ఆనకట్టలను తెంపి నీటిని కిందకు వదులుతున్న పరిస్థితులు దాపరిస్తున్నాయి. మండలంలోని కిష్టంపల్లి గ్రామంలోని రాంరెడ్డి కుంట గత మూడు రోజుల పాటు కురిసిన వర్షాల కారణంగా నిండుకుంటున్నది. దీంతో చెరువు శిఖంలో పంటలు పండించుకుంటున్న రైతుల పంటపొలాలు నీట మునుగుతున్నాయి. తూంల ద్వారా నీటిని మళ్లించకుండా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఏకంగా కట్టను తెంచేశారు. దీంతో కుంటలో నిండుకుని ఉన్న నీరంతా వృథాగా కిందకు పారింది. విషయాన్ని తహసీల్దార్ రవికుమార్ యాదవ్‌కు గ్రామ రైతులు తెలుపగా ఇరిగేషన్ ఏఈని అక్కడకు పంపించారు. తెగిన కట్టను పూడ్చడానికి ఖర్చు అవుతుందని రైతులు భరిస్తే పనులు చేస్తామని చెప్పడంతో రైతులు తామేందుకు భరించాలి అని అధికారులు తెలిపారు. దీంతో అక్కడి నుంచి అధికారులు వెళ్లిపోవడంతో కుంటలోని నీరు వృథావుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. ఇప్పటికైనా అధికారులు కట్టను తెంపిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బాలికలకు సైకిళ్ల వితరణ

పాన్‌గల్: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 20మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. శుక్రవారం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఓఎస్‌డీ శ్రీనివాస్, వనజల దంపతుల సహకారంతో దాత ఆర్ఎస్ఆర్ సివిల్ సర్వేయర్స్ ఎండీ డా.నగార రమేష్ ఆర్థిక తోడ్పాటుతో రూ.1.50 లక్షలతో సైకిళ్లను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం, ఉపాధ్యాయులు దాతలకు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్‌సాగర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్‌నాయుడు, రవికుమార్, పాల్గొన్నారు.



సైకిళ్లు అందుకున్న బాలికలతో దాత రమేశ్

పాఠశాలలకు సామగ్రి అందజేత



ఖిల్లాఘనపురం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న దాతలు

చిన్నంబావి: పదోతరగతి పరీక్ష ఫలితాల్లో మండల మొదటిర్యాంకు సాధించిన కస్తూర్బా పాఠశాల విద్యార్థినికి రూ.5వేలను పెద్దదగడ గ్రామానికి చెందిన పరుషరాముడు అందించారు. అదేవిధంగా ఉన్నత పాఠశాల మొదటి, ద్వితీయ ర్యాంకుల విద్యార్థులకు రూ.5వేలు, రూ.3వేలను భాస్కర్‌యాదవ్ అందించారు. అదేవిధంగా పూర్వవిద్యార్థులు పురేందర్‌గౌడ్, సాయిశంకర్‌గౌడ్ సౌండ్ సిస్టం, బెక్కెం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు బెంచీలు, కుర్చీలను వితరణ చేశారు.

కొత్తకోట రూరల్: మండలంలోని పాలెం గ్రామంలోని హరిజనవాడలో ప్రాథమిక పాఠశాలకు టీజీ మహేష్ సొంతఖర్చుతో సౌండ్‌బాక్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెద్దిరాజు, సీహెచ్ నర్సింహ, గగన్‌దీప్ ఉన్నారు.

బ్యాగులు, నోట్‌బుక్కుల పంపిణీ

ఖిల్లాఘనపురం: మండలకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పిక్, గ్రీన్‌స్టార్ ఎరువుల కంపెనీ సిబ్బంది స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్కులు పంపిణీ చేశారు. అసిస్టెంట్ మేనేజర్ నటరాజ్, జూనియర్ డెవలప్‌మెంట్ అధికారి ప్రశాంత్, ఎస్‌వి రమేష్ బ్యాగులు, నోట్ బుక్కులు అందజేశారు. హెచ్ఎం మునావర్ సుల్తానా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు యూనిఫాంలు, నగదును అందజేసి అధ్యాపకుడు కురుమూర్తి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురికి విద్యార్థులకు నగదు పురస్కారాలను ప్రిన్సిపల్ సైదులు చేతుల మీదుగా అందజేశారు.



సౌండ్‌బాక్స్ అందజేస్తున్న టీజీ మహేష్

అధ్వానంగా రామన్‌పాడు దారి

- ముళ్లపొదలతో నిండుకున్న రోడ్డు
- గుంతలమయంతో ప్రమాదాలు
- దారి మళ్లింపుతో వాహనాల బారులు

ఆత్మకూర్: పట్టణం నుంచి రామన్‌పాడ్ ప్రాజెక్టుకు వెళ్లే మార్గం అధ్వానంగా మారింది. ప్రియదర్శిని జూరాలప్రాజెక్టు పరిధిలోకి వచ్చే ఈ రోడ్డు గురించి అధికారులు పట్టించుకోకపోవడంతో ఇరువైపులా ముళ్లపొదలు రోడ్డుకు కప్పివేయండంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనికితోడు రోడ్డంతా గుంతలమయం కావడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పీజేపీ అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయడంతో పాటు ముళ్ల పొదలను తొలగించాలని కోరుతున్నారు. మదనాపురం వద్ద సైఫాన్‌సిస్టం ఓపెన్ కావడంతో రాకపోకలన్నీ రామన్‌పాడు నుంచేకొనసాగుతుండడంతో వాహనాలు బారులు తీరుతున్నాయి. దీంతో గుంతలమయంగా మారి ప్రమాదాలకు గురవుతున్నారు.



ఆత్మకూర్ నుంచి రామన్‌పాడు వెళ్లే రోడ్డుకు నీరు వెళ్తున్న దృశ్యం



రోడ్డు దాటేందుకు అవస్థ పడుతున్న ప్రయాణికులు



రహదారులు గుంతలు ఇలా..



రోడ్డు దుస్థితి ఇలా..